# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

■ అదనపు కలెక్టర్ కిశోర్

ముథోల్, సెప్టెంబర్ 30 : గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చించాల గ్రామాన్ని సందర్శించారు. పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం రోడ్లు, మురుగు కాలువలను పరిశీలించారు. మురుగు కాలువలు తీయకపోవడం, సెగ్రిగేషన్ షెడ్డులో చెత్త వేయడం లేదని అసంతృప్తి వ్యక్తం పరిచారు. సిబ్బంది పనితీరు బాగా లేదన్నారు. డీటీ శేఖర్, ఎంపీడీవో సురేశ్ బాబు, పంచాయతీ కార్యదర్శి అమిత ఉన్నారు.



మురుగు కాలువను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ కిశోర్

# కొత్త మండలాలు ఏర్పాటు చేయాలి



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న ప్రజాప్రతినిధులు

తానూర్, సెప్టెంబర్ 30 : తానూర్ మండలం బెల్తరోడ, కుభీర్ మండలం మాలే గాం గ్రామాలను నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మంత్రి ఐకే రెడ్డికి తానూర్, కుభీర్ మండలాల ప్రజాప్రతి నిధులు శనివారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. కొత్త మండలాల విషయంలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని కోరారు. మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, తరోడ మాజీ సర్పంచ్ ఆరీఫ్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భైంసాటౌన్, సెప్టెంబర్ 30 : కుంసర గ్రామంలో రూ. 20 లక్షలతో చేపట్టనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం బీఆర్ఎస్ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్, నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాలాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఎంపీటీసీ నర్సారెడ్డి, బీఆర్ ఎస్ నాయకులు అమేందర్ రెడ్డి, సోలంకి భీంరావు, ఎగ్గాం సర్పంచ్ సంజీవ్ రెడ్డి, కార్యదర్శి సంజయ్, ప్రతాప్ సింగ్ పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సహకరించండి

తానూర్, సెప్టెంబర్ 30 : మండల అభివృద్ధికి అధికారులు,ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీపీ బొందనపొల్ల మంజుల పేర్కొన్నారు. శనివారం రైతు వేదికలో ఎంపీపీ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజుల మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేస్తేనే మండలం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. బెంబర్, సర్పంచ్ బాలాజీ, మొగిలి ఎంపీటీసీ సోయాపంటకు తెగుళ్లు సోకి ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీకి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ 10 లక్షలు మంజూరు చేశారన్నారు. గ్రామాల్లో పనులను చేపట్టాలన్నారు. కోలూర్ సర్పంచ్ చంద్రకళ మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ పోల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. మిగితా శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. వైస్ ఎంపీపీ జెల్లావార్ చంద్రకాంత్, హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్‌రావ్ పటేల్, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌రావ్‌పటేల్, తహసీల్దార్ లింగామూర్తి, విద్యాధికారి సుభాష్, ఏవో గణేశ్, వెటర్నరీ డాక్టర్ గోపాల్ మహాజన్, విద్యుత్ ఏఈ జాదవ్ ప్రదీప్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు తాడేవార్ విఠల్, ఎంపీటీసీలు లక్ష్మణ్, జాదవ్ సుగంధా, పద్మ బాయి, బసవేశ్వర్, సర్పంచ్‌లు గోప సాయినాథ్, బాలాజీ, చంద్రకళ, అబ్దుల్ గనీ, పుండ్లిక్, సాయినాథ్, సాధప్పపటేల్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంపీపీ మంజుల

## రూ. 50 లక్షలు మంజూరు

భైంసా, సెప్టెంబర్ 30 : భైంసాలోని వృద్ధాశ్రమానికి రూ. 50 లక్షల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రులు కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సర్టిఫికెట్ కోర్సు నిర్వహణ

భైంసా, సెప్టెంబర్ 30 : భైంసాలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో యోగా, ధ్యానం అనే అంశంపై 30 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం సుధాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం 3వ తేదీన 3.30 నుంచి 4.30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పరామర్శ

కుంటాల, సెప్టెంబర్ 30 : అంబకంటి గ్రామానికి చెందిన మహేందర్ ఇటీవల పిడుగుపాటుకు మృతి చెందారు. శనివారం బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు జీవీ రమణా రావు పరామర్శించారు. బాధిత కుటుంబీకులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వీరి వెంట శేఖర్ రావు, లింగారావు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేశ్, అంబకంటి ఉప సర్పంచ్ రమేశ్, దేవన్న, ప్రవీణ్ రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## 3న ఆలయ హుండీ లెక్కింపు

బాసర, సెప్టెంబరు 30 : బాసర అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపును అక్టోబర్ 3వ తేదిన నిర్వహించనున్నట్లు ఆలయాధికారులు తెలిపారు. అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కింపు జరుపనున్నారు.



మాట్లాడుతున్న ఏరువాక ముథోల్ శాస్త్రవేత్త డాక్టర్ కార్తీక్

# కిసాన్ సారథిపై రైతులకు అవగాహన

తానూర్, సెప్టెంబర్ 30 : మండలంలోని ఝరి(బీ) గ్రామంలో శనివారం ఏరువాక కేంద్రం ముథోల్ శాస్త్రవేత్త డాక్టర్ కార్తీక్ కిసాన్ సారథిపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు ప్రతి రోజు వ్యవసాయ సూచనలు, సందేహాలను వారి మొబైల్ ఫోన్ ద్వారా పంపిస్తామని వివరించారు. గ్రామంలోని రైతుల సోయా, పత్తి పంటలను పరిశీలించి సలహాలను అందించారు. ఏఈవో రమేశ్, వార్డు సభ్యుడు గైక్వాడ్ సాయినాథ్, రైతులు యోగేశ్, రాములు పాల్గొన్నారు.

# స్వామినాథన్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

భైంసా, సెప్టెంబర్ 30 : భైంసాలోని గోపాల్ రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత దేశ హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌కు శనివారం అధ్యాపకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వామినాథన్ వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన నూతన పద్ధతులు ఎంతో పనికొస్తున్నాయని, వారి సేవలను దేశమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా గుర్తించిందని పేర్కొన్నారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అధ్యాపకులు మధు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.18.5 కోట్లు మంజూరు

కుభీర్, సెప్టెంబర్ 30 : కుభీర్‌లోని పలు గిరిజన తండాలకు బీటీ రోడ్లు అభివృద్ధి పరిచేందుకు గానూ గిరిజన సంక్షేమ శాఖ నుంచి 18.5 కోట్లు నిధులు మంజూరయ్యాయని జడ్పీటీసీ అల్కా తాయి చౌహాన్ పేర్కొన్నారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కృషితో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. డోడర్న ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి డోడర్న 1,2,3,4,5 తండాలు, వాసీ బార్డర్ వరకు రూ.6 కోట్ల 16 లక్షలు, సిర్పెల్లి నుంచి సిర్పెల్లి 3 వరకు రూ.3 కోట్ల 68 లక్షలు, పార్డి(బీ) నుంచి హల్దా వరకు రూ.కోటి 82 లక్షలు, వీరేగావ్ నుంచి శివుని తండా వరకు రూ.2 కోట్ల 84 లక్షలు, పల్సి తండా నుంచి పార్డి(కే) తండా వరకు రోడ్డు నిర్మాణానికి రూ.2 కోట్ల 74 లక్షలు మంజూరైనట్లు వివరించారు. గిరిజన తండాల రోడ్లకు రూ.31 కోట్ల 40 లక్షలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. నాయకుడు సంజయ్ చౌహాన్, సర్పంచ్‌లు జాదవ్ శంకర్ పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ

సోన్, సెప్టెంబర్ 30 : పాక్‌పట్ల జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పది మంది విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను హెచ్ఎం వెంకన్న అందించారు. 9, 10వ తరగతి చదువుతున్న ఉల్లాస్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒక్క విద్యార్థికి రూ. వెయ్యి చొప్పున అందించారు.

## ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనం

కుంటాల, సెప్టెంబర్ 30 : మండలంలోని పలు గ్రామాల్లో బొజ్జ గణనాథులకు భక్తి శ్రద్ధలతో ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రశాంతమైన వాతావరణంలో గురువారం గణేశ్ నిమజ్జన వేడుకలు జరిగాయి. కల్లూరు, కుంటాలతో పాటు ఆయా గ్రామాల్లో గణేశ్ శోభాయాత్ర కనులపండువగా కొనసాగింది. కుంటాలలోని మణికంఠ యూత్ అసోసియేషన్ గణేశ్ మండ పం వద్ద ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నదానం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

## ఘనంగా పోషణ మాసోత్సవం

భైంసాటౌన్, సెప్టెంబర్ 30 : మండలంలోని పెండ్‌పెల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ భారతి మాట్లాడుతూ పోషకాహార లోపం నివారణకే ప్రభుత్వం ప్రతియేటా పోషణ మాసం ఉత్సవాలు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు వారికి అవగాహన కల్పించారు. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, స్కూల్ టీచర్ లక్ష్మి, వనిత, ఏఎన్ఎంలు శాంత, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పట్టేందుకు వెళ్లి..



చిన్న సాదు (ఫైల్)

లోకేశ్వరం, సెప్టెంబర్ 30 : లోకేశ్వరం గ్రామానికి చెందిన తోకల చిన్న సాదు (44) అనే వ్యక్తి చేపలు పట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే శనివారం మధ్యాహ్నం 1 గంటల ప్రాంతంలో చేపలు పట్టడానికి చిన్న సాదు లోకేశ్వరంలోని భగీరథ చెరువులోకి వెళ్లాడు. 2 గంటల సమయంలో అతడు తెప్పు మీద కూర్చొని వల వేస్తుండగా తెప్పకు ఉన్న కట్టెలు విరిగి చెరువులో పడిపోయి మృతి చెందాడు. చేపలు పడుతున్న తోకల కిశోర్ చూసి చిన్న సాదు కుటుంబ సభ్యులకు తెలిపారు. చెరువులో వెతకగా సాయం త్రం 5 గంటల ప్రాంతంలో మృతదేహం లభించింది. సాదు భార్య ఇంద్ర ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.